www.dsresearchcentre.com

# క్యాన్సరు రోగులకు ప్రాచీన ఆయుర్వేద సిద్ధాంతం

క్యాన్సరు ఉన్న ప్రజలకు,
వాళ్ళ కుటుంబాలకు మరియు
స్నేహితులకు మార్గదర్శిని

#togetherwecan #defeatcancer

D.S. Research Centre
LET US SAVE OUR WORLD FROM CANCER
An "ISO 9001:2015" Organization

# క్యాన్సరుపై గెలవాలంటే ద్వంద్వ పోరాటం చేయవలసిన ఆవశ్యకత ఉంది



'' క్యాన్సరు కణాలు మనిషి ఆరోగ్యాన్ని శరవేగంగా క్షీణింపజేస్తే, క్యాన్సరుతో కూడిన కణితులు రోగి జీవితంలో గణనీయమైన బాధ మరియు అసౌకర్యం కూడా కలిగించగలవు. కాబట్టి, ప్రాచీన ఆయుర్వేద–ఆధారిత న్యూట్రియంట్ ఎనర్జీ చికిత్స ద్వారా క్యాన్సరు వృద్ధిని నియంత్రించడానికి అదనంగా, సర్జరీ, రేడియోథెరపి మరియు రెగ్యులర్ కీమోథెరపి ద్వారా క్యాన్సరు లక్షణాలను అదుపుచేయవలసిన ఆవశ్యకత కూడా ఉంది.''

డా. ఉమాశంకర్ తివారి మరియు ప్రొఫెసర్ శివ శంకర్ త్రివేది
వ్యవస్థాపక శాస్త్రవేత్త, డి.ఎస్. రీసెర్చ్ సెంటర్.



## క్యాన్సరుపై జరిపే పోరాటానికి నాయకత్వం వహించడం ఎల్లప్పుడూ మీపై దృష్టిపెడుతుంది.

డి.ఎస్. రీసెర్చ్ సెంటర్ అనేది క్యాన్సరు చికిత్సలో అగ్రగామి సంస్థ. దార్శనిక శాస్త్రవేత్తలు డా. ఉమా శంకర్ తివారి మరియు ప్రొఫెసర్ శివ శంకర్ త్రివేదిలు 1965లో దీనిని స్థాపించారు. క్యాన్సరు చికిత్స పట్ల వారు అవలంబించిన సహజమైన మరియు పవిత్రమైన వైఖరి సంప్రదాయ పద్ధతులను మార్చేసింది మరియు ఈ కేంద్రానికి చెందిన నిపుణుల బృందం రోగులకు వ్యక్తిగత చికిత్సలను అభివృద్ధి చేయడానికి అవిశ్రాంతంగా పని చేసింది. రోగులకు మరియు వాళ్ళ కుటుంబాలకు సాధ్యమైనంత అత్యుత్తమ సంరక్షణ మరియు మద్దతు ఇవ్వడానికి కట్టుబడిన డి.ఎస్. రీసెర్చ్ సెంటర్, క్యాన్సరు చికిత్సలో విజయం సాధించినందుకు అంతర్జాతీయ గుర్తింపు పొందింది. శాస్త్ర పరిశోధన హద్దులను విస్తరింపజేయడాన్ని మరియు క్యాన్సరుపై పోరాడేందుకు వినూత్నమైన చికిత్సలను అభివృద్ధి చేయడాన్ని కొనసాగించడం ఈ సెంటర్ లక్ష్యం.

# ఏం ఆశించాలి

## క్యాన్సరు చికిత్స వేరియబిలిటి: జటిలసమస్యలు మరియు ప్రభావశీలత

- షరతులతో కూడిన చికిత్సను ఈ కేంద్రం అందించదనే విషయం క్యాన్సరు రోగులు మరియు వాళ్ళ కుటుంబాలు దృష్టిలో ఉంచుకోవాలి. రోగి చికిత్సను ప్రభావవంతం చేయాలంటే, ఉభయ విధాలుగా వివేకవంతమైన పోరాటం చేయవలసి ఉంటుందని ప్రాచీన ఆయుర్వేద పద్ధతిపై ఆధారపడిన న్యూట్రిషన్ ఎనర్జీ థెరపి విజయవంతంగా చేసిన క్యాన్సరు చికిత్స ఫలితాలు ధృవీకరించాయి.

- క్యాన్సరు చికిత్స సమయంలో కలిగే జటిలసమస్యలు, ప్రభావితమైన అవయవాలు మరియు క్యాన్సరు తీవ్రతపై ఆధారపడి మారిపోవచ్చు. ప్రామాణిక వైద్య పద్ధతులు ఉపయోగించి వీటిని పరిష్కరించవలసిన అవసరం ఉండొచ్చు. ఇంకా, ప్రతి రోగి విభిన్న రకాల క్యాన్సర్లకు విభిన్నంగా స్పందిస్తుంటారు, కాబట్టి థెరపి ప్రభావశీలతకు కాల వ్యవధిని ఊహించడం కష్టమవుతుంది.

- చికిత్స కాలంలో, రోగి యొక్క ఆరోగ్యం మరియు పురోగతిపై ఎప్పటికప్పుడు అప్‌డేట్‌లను ఈమెయిల్ రూపంలో తెలియజేసేందుకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. మీరు ఇచ్చిన రిపోర్టులను జాగ్రత్తగా తయారుచేయడంపై ఆధారపడి చికిత్స మార్గాన్ని నిర్ణయించడం జరుగుతుంది. దయచేసి కమ్యూనికేషన్‌లన్నిటిలోనూ రోగి యొక్క యుఐడి నంబరు మరియు రిజిస్టర్డు మొబైల్ నంబరు చేర్చండి.





- క్యాన్సరు చికిత్స చేయించుకుంటున్న రోగులు అత్యుత్తమ ఫలితాలు మరియు అత్యున్నత జీవనశైలితో సుదీర్ఘ కాలం పాటు ఆరోగ్యకరమైన మరియు మామూలు జీవితం గడుపుతారని ఆశిస్తున్నాము. చికిత్స సంక్లిష్టమైనది కాబట్టి, చికిత్సతో ముడిపడివున్న ప్రమాదాన్ని రోగులు తప్పకుండా అర్థంచేసుకోవాలి, అదే సమయంలో చికిత్స ప్రొటోకాల్స్ ప్రజలు క్యాన్సరుపై పోరాడేందుకు ప్రామాణిక చికిత్స పొందుతున్నారని నిర్ధారిస్తాయి.

- మా చికిత్స ఏర్పాట్లను మరియు నదుపాయాలను సమగ్రంగా అర్థంచేసుకునేందుకు మా కేంద్రం తయారుచేసిన బ్రోచర్‌ని సమీక్షించవలసిందిగా మరియు సమాచార డెస్క్‌లో ఉన్న మా అనుభవజ్ఞులైన సిబ్బందితో మాట్లాడవలసిందిగా మేము గట్టిగా సిఫారసు చేస్తున్నాము. సాధ్యమైనంత ఉత్తమ ఫలితం పొందాలంటే మా క్యాన్సరు సంరక్షణ టీమ్‌లో సభ్యునిగా మీ సహకారం కీలకం.

- ప్రశ్నలు అడగటానికి లేదా ఆందోళనలు వ్యక్తపరచడానికి సంకోచించకండి. మీరు అవగాహనతో ఉండటం అత్యావశ్యం మరియు అదనపు మద్దతు మరియు సహాయం అందించేందుకు సన్నిహిత కుటుంబ సభ్యురాలిని లేదా సహాయకురాలిని అట్టిపెట్టుకో వలసిందిగా మేము సూచిస్తున్నాము.



- ప్రాచీన ఆయుర్వేద పద్ధతిపై ఆధారపడి న్యూట్రియంట్ ఎనర్జీ చికిత్సలో ఫలితాలు విజయవంతం కావడానికి సుస్థిరత మరియు కట్టుబడటం కీలకమైనవి. డి.ఎస్. రీసెర్చ్ సెంటర్‌లో, మా రోగులకు సాధ్యమైనంత అత్యుత్తమ ఫలితం పొందేలా చూసేందుకు మేము నిపుణుల మార్గదర్శనం మరియు మద్దతు ఇస్తాము. చికిత్సను నిలిపివేయడం లేదా తాత్కాలికంగా విరమించడం గురించి ఏవైనా నిర్ణయాలు తీసుకునే ముందు మా నిపుణులను సంప్రదించడం ముఖ్యం.

- ఒకవేళ తాత్కాలికంగా చికిత్సకు విరామం ఇస్తే, విఘాతం కలగడాన్ని నివారించేందుకు చికిత్సను ఎలా పునఃప్రారంభించాలనే దానిపై మా నిపుణులు మీకు మార్గదర్శనం చేస్తారు. రోగికి చికిత్స ప్రభావవంతమైనది కాదని మీరు భావిస్తే మేము శాస్త్రీయంగా గట్టి సలహా కూడా ఇవ్వగలము.

- చికిత్సను పూర్తిచేసిన తరువాత కూడా, రోగి స్థితిని క్రమంతప్పకుండా పర్యవేక్షించడం అత్యావశ్యం. దయచేసి ప్రిస్క్రయిబ్ చేసిన మందుల మోతాదును ఖచ్చితంగా తూచ తప్పకుండా పాటించండి మరియు మా చికిత్సతో కలిపి తీసుకుంటున్న ఏవైనా ఇతర మందులను మాకు తెలియజేయండి.



# రోగులు మరియు వాళ్ళ కుటుంబాల కోసం

- కేంద్రం ఇచ్చిన సూచనలను స్పష్టంగా అర్థంచేసుకోండి మరియు మందులు ఎప్పుడు తీసుకోవాలి, వీటిని ఎంత తరచుగా తీసుకోవాలి, మరియు వీటిని ఎలా తీసుకోవాలి లాంటి నిర్దిష్ట మందుల సూచనలు నమోదు చేయండి.
- రావడానికి ముందు ఫోన్‌లో కేంద్రానికి తెలియజేయండి, దీనివల్ల మీకు సమయం ఆదా అవుతుంది. మీ వద్ద తగినన్ని మందులు ఉన్నప్పుడు కొద్ది రోజుల ముందుగానే మందులను మెయిల్/కొరియర్ ద్వారా మాత్రమే ఆర్డరు ఇవ్వండి, ఎందుకంటే ఆర్డరు కేంద్రానికి రావడానికి మరియు మందులు మీకు చేరడానికి కొంత సమయం పడుతుంది. ప్రారంభించిన తరువాత, మందులను క్రమంతప్పకుండా మరియు వరుసక్రమంలో తీసుకోవడానికి విఘాతం కలగకుండా చూడాలి.
- రోగి చుట్టూ ఉండే వాతావరణం నిరుత్సాహం కలిగించకూడదు, దీనికి బదులుగా ఉత్సాహం మరియు నైతికత కలిగించే వాతావరణం ఉండాలి. ఈ కేంద్రంలో లభిస్తున్న "క్యాన్సరు ఓడిపోవడం మొదలైంది" పుస్తకంలో, క్యాన్సరు నుంచి ప్రాణాలతో బయటపడిన వ్యక్తుల గురించిన కథలను క్యాన్సరు రోగులు మరియు వాళ్ళ కుటుంబాలు అధ్యయనం చేయాలి. ఇది క్యాన్సరు రోగుల్లో విశ్వాసం పెంచుతుంది మరియు ఇలాంటి ప్రమాదకరమైన క్యాన్సరును ఇతరులు ఓడించగా మనం ఎందుకు ఓడించలేము అనే ఆశ ఇతర రోగులకు మరియు వాళ్ళ కుటుంబాలకు కలిగిస్తుంది.

# ‘‘న్యూట్రియంట్ ఎనర్జీ థెరపి: ప్రాచీన ఆయుర్వేదిక్ సిద్ధాంతాలతో మీ క్యాన్సరు ప్రయాణానికి సాధికారికత కల్పించుట’’

న్యూట్రియంట్ ఎనర్జీ థెరపి అనేది క్యాన్సరు రోగుల ఆరోగ్యానికి మరియు జీవశక్తికి మద్దతు ఇచ్చేందుకు సహజమైన  మరియు నాన్–ఇన్వేజివ్ మార్గం. ప్రాచీన ఆయుర్వేదిక్ సిద్ధాంతాలపై ఆధారపడిన వివిధ సహజమైన ఆహార మెటీరియల్స్ నుంచి ఇది తయారుచేయబడుతోంది. జీవశక్తిని అభివృద్ధి చేయడంలో, సర్వోత్తమ ఆరోగ్యాన్ని పెంపొందించడంలో మరియు శరీరంలో బ్యాలెన్స్‌ని పునరుద్ధరించడంలో ఈ థెరపి సురక్షితమైనదని మరియు ప్రభావవంతమైనదని శాస్త్రీయ అధ్యయనాలు వెల్లడించాయి.

కణాలు మామూలుగా పనిచేయడాన్ని క్రమబద్ధం చేసేందుకు మరియు క్యాన్సరు వృద్ధికి మరియు మెటాస్టాసిస్‌కి దోహదపడగల అతిక్రమణలను తొలగించేందుకు న్యూట్రియంట్ ఎనర్జీ థెరపి సహాయపడగలదు. అవాంఛిత దుష్ప్రభావాలు కలిగించే సంప్రదాయ క్యాన్సరు చికిత్స విధానాలకు ఇది ఆశాజనకమైన  ప్రత్యామ్నాయంగా ఉంటోంది.

న్యూట్రియంట్ ఎనర్జీ థెరపి వల్ల కలిగే ముఖ్య ప్రయోజనాల్లో ఒకటి ఏమిటంటే రోగుల జీవనశైలిని పెంచుతూనే క్యాన్సరుకు గల మూల కారణాలపై ఇది ప్రభావవంతంగా పోరాడుతుంది. బ్యాలెన్స్‌ని పునరుద్ధరించడం ద్వారా మరియు సర్వోత్తమ ఆరోగ్యాన్ని పెంపొందించడం ద్వారా, క్యాన్సరు యొక్క సవాళ్ళను అధిగమించడానికి రోగులకు న్యూట్రియంట్ ఎనర్జీ థెరపి సహాయపడగలదు మరియు వాళ్ళ యొక్క సమగ్ర క్షేమాన్ని పెంపొందిస్తుంది.

న్యూట్రియంట్ ఎనర్జీ డిమాండ్ జీవితానికి నిలకడగా ఉంటుందని మరియు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు ఏవీ ఉండవనే నమ్మకం న్యూట్రియంట్ ఎనర్జీ థెరపిలో కీలకమైనది. ఆరోగ్యకరమైన బ్యాలెన్స్ కలిగివుండటానికి ఈ థెరపి రోగులకు సహాయపడవచ్చు మరియు ప్రతికూల దుష్ప్రభావాలు ఏవీ లేకుండా జీవశక్తిని పెంపొందించవచ్చు.

న్యూట్రియంట్ ఎనర్జీ థెరపి అనేది క్యాన్సరు చికిత్సకు అదనపు విలువ అయినప్పటికీ, కణితి/లక్షణాలు ప్రమాదకరంగా ఉన్న కేసుల్లో లేదా అత్యవసర ఆరోగ్య సంక్షోభం ఉన్న సమయంలో డాక్టరు నుంచి సలహా తీసుకోవడం ముఖ్యం.

## అత్యవసర పరిస్థితిలో రోగి వైద్య సహాయం కోరవలసిన ఆవశ్యకత ఉంది.



క్యాన్సరు చికిత్సలో, లక్షణాలను పోగొట్టేందుకు తరచుగా బలమైన ఔషధాలను ఉపయోగిస్తారు, కానీ దీర్ఘకాలంలో క్యాన్సరు మరింత ఉధృతం కావడానికి ఇది దారితీయొచ్చు. అయితే, కొన్ని పరిస్థితుల్లో, స్వల్ప కాలంలో క్యాన్సరు కణాలు మరియు కణితులు కలిగించే బాధలను తగ్గించడానికి ఇలాంటి ఔషధాలు అవసరం కావచ్చు. ప్రాచీన ఆయుర్వేదంపై ఆధారపడి, న్యూట్రియంట్ ఎనర్జీ థెరపీ చేయించుకుంటున్న రోగులు లేదా కుటుంబాలకు, చికిత్సతో పాటు రోగి యొక్క జీవనశైలికి ప్రాధాన్యత ఇవ్వడం ముఖ్యం. ఒకవేళ అత్యవసరమైతే, సంప్రదాయ మందులను విస్మరించకూడదు, ఎందుకంటే సత్వరం వైద్య చికిత్స చేసేందుకు ఇవి అవసరం.

# నొప్పి భరించలేని విధంగా ఉన్నప్పుడు.

- నొప్పి కనుక భరించలేని విధంగా ఉంటే, డాక్టరు సలహా మేరకు నొప్పి–ఉపశమన మందులు తీసుకోవచ్చు.
- అయితే, పెయిన్‌కిల్లర్స్ చాలా ఎక్కువగా తీసుకోవడం వల్ల ఇతర సమస్యలు కలగవచ్చనే విషయం దయచేసి గమనించండి. పెయిన్‌కిల్లర్స్ నొప్పి లక్షణాలను మాత్రమే ఆపుతాయి మరియు వ్యాధిని నియంత్రించేందుకు సహాయపడవు.





# అమితంగా నీరసం మరియు అలసట అనుభవిస్తున్నప్పుడు!

- క్యాన్సరు వల్ల కలిగే నీరసం మరియు అలసట అనేవి క్యాన్సరు వల్ల కలిగే దుష్ప్రభావాల్లో ఒకటి. క్యాన్సరు ఉధృతంగా ఉన్న దశలో, క్యాన్సరు కణితులను మరియు శరీరంలోని వివిధ భాగాల్లోని కణాలను నిర్మూలించేందుకు చేసే కృషి, మరియు నీరు జమవ్వడం, నొప్పి, నిద్ర మరియు ఆకలి కోల్పోవడం లాంటి సమస్యలను నివారించడం కూడా రోగికి నీరసం కలిగించవచ్చు.
- ఇలాంటి పరిస్థితుల్లో, యోగ్యుడైన డాక్టరు సహాయంతో నీరసాన్ని పారదోలేందుకు కృషి చేయబడుతుంది.



# గాయాలు మరియు కణితుల వల్ల అసౌకర్యం ఉన్నప్పుడు

- క్యాన్సరు వల్ల రోగికి గాయం లేదా కణితి ఉన్నప్పుడు, దీనికి సంబంధించిన సమస్యకు డాక్టరు లేదా ఆసుపత్రి సహాయం తీసుకోవాలి. పెరుగుతున్న కణితిలను సర్జరీతో తొలగించవచ్చు లేదా రేడియేషన్ థెరపీతో అణచివేయవచ్చు, ప్రాణాంతక క్యాన్సర్లలో, పెరుగుతున్న కణితిల వల్ల రోగి యొక్క రక్త నాళంలో బ్లాకేజ్, వెన్నుముకను ప్రభావితం చేస్తుందని లేదా గాయాలను మాన్పడం చేయదని, వ్యాధి తీవ్రతను పెంచుతు ందని, తద్వారా రోగి యొక్క జీవనశైలిని ప్రభావితం చేస్తుందని తరచుగా గమనించబడుతోంది.

- ముదిరిన క్యాన్సరుకు సర్జరీ చేయడంలోని లక్ష్యం కణితి వల్ల కలిగే దుష్ప్రభావాలను తొలగించడం. రోగికి కనుక కణితి ఉంటే, ప్రాచీన ఆయుర్వేదంపై ఆధారపడి న్యూట్రిషనల్ ఎనర్జీ థెరపీతో పాటు సర్జరీ చేయించుకోవలసిందిగా సలహా ఇవ్వబడుతోంది, ఈ ప్రక్రియ క్యాన్సరు రోగి యొక్క జీవనశైలిని పెంపొందించవచ్చు. అనేక మంది రోగుల్లో, రోగి ఆరోగ్యం రీత్యా సర్జరీకి కొద్ది నెలల ముందు ఈ థెరపీ ఉపయోగించబడుతుంది.

# శరీరంలో ఏ భాగంలోనైనా నీరు జమయినప్పుడు లేదా వాపు స్థితి ఉన్నప్పుడు.



మెదడు, కాలేయం, పొట్ట, అండాశయాలు మరియు ఇతర అవయవాలకు క్యాన్సరు ఉన్న రోగులు శరీరంలో నీరు జమయ్యే సమస్యతో సతమతమవుతుంటారు. శరీరంలోని కణాలు ఈ నీటిని విడుదల చేస్తాయి. ఇది ఎక్కువగా ఉంటే అనేక సమస్యలు కలిగించవచ్చు. ఇలాంటి పరిస్థితిలో, నైపుణ్యం గల డాక్టరు లేదా అనువత్రి యొక్క సహాయం తీసుకోవాలి.

## ఊపిరితిత్తుల్లో నీరు జమయినప్పుడు.

ఊపిరితిత్తుల క్యాన్సరు ఉన్న రోగులు శ్వాస తీసుకోలేకపోవడం, దగ్గు, కఫం మరియు ఛాతీ నొప్పి లాంటి సమస్యలతో పాటు, ఊపిరితిత్తుల్లో నీరు జమవ్వడాన్ని తరచుగా అనుభవిస్తారు. ప్రత్యేక పరిస్థితుల్లో, నైపుణ్యం గల డాక్టరు లేదా ఆసుపత్రి యొక్క సహాయం తీసుకోవడం అత్యావశ్యం.

## శ్వాసకు విఘాతం కలిగిన స్థితి ఉన్నప్పుడు.

గొంతు, స్వర పేటిక మరియు వాయుమార్గాలకు క్యాన్సరు ఉన్న రోగులు తరచుగా శ్వాసకు విఘాతం కలగడం అనుభవిస్తారు. ఇలాంటి పరిస్థితిలో, నైపుణ్యం గల సర్జన్‌తో ట్రకియోస్టొమి (శ్వాస గొట్టం) పెట్టించుకోవాలి.



# క్యాన్సరు రోగికి ఫీడింగ్ ట్యూబు అవసరమైనప్పుడు:

- రోగికి నోరు/అన్నవాహిక క్యాన్సరు ఉండి ద్రవాహారం తీసుకోలేనప్పుడు, ఫీడింగ్ ట్యూబు పెట్టించుకునేందుకు నైపుణ్యంగల సర్జన్‌ని సంప్రదించాలి. రోగికి ఈ ట్యూబు గుండా పొట్టకు ఆహారం అందించవచ్చు.
- మందులను నీటిలో కరిగించి కూడా ఈ ట్యూబు ద్వారా ఇవ్వవచ్చు.





# అబ్‌స్ట్రక్టివ్ జాండీస్ (పిలియా) స్థితి ఉన్నప్పుడు

- కాలేయం, గాల్‌బ్లాడర్, క్లోమం, సిబిడి మరియు ప్లీహం క్యాన్సరు ఉన్న రోగులు అబ్‌స్ట్రక్షన్ వల్ల తరచుగా పచ్చకామెర్లు అనుభవిస్తారు. పచ్చకామెర్లు అమితంగా ఉన్నప్పుడు, బైల్ డక్ట్‌ని తొలగించేందుకు కాలేయంలో పెట్టిన ట్యూబు లేదా స్టెంట్‌తో బైపాస్ సర్జరీ ద్వారా బైల్ డక్ట్ క్లియరెన్స్ సాధించవచ్చు, తద్వారా పచ్చకామెర్ల లక్షణాలను నిర్మూలించవచ్చు. ఇది రోగికి పచ్చకామెర్లను తొలగిస్తుంది.
- కాలేయం క్యాన్సరు ఉన్న రోగుల యొక్క శరీర ఉష్ణోగ్రత మధ్యాహ్నం నుంచి అర్ధరాత్రి వరకు మామూలుగా ఉండవలసిన దానికి మించి సాధారణంగా పెరుగుతుంది. ఉష్ణోగ్రత 100 డిగ్రీల ఫారెన్‌హీట్‌కి మించి పెరిగినప్పుడు జ్వరం మందులు మాత్రమే తీసుకోవాలి. రోగి స్థితి నియంత్రణలోకి వస్తేనే పచ్చకామెర్లు మరియు అధిక ఉష్ణోగ్రత నుంచి ఉపశమనం సాధించవచ్చు.



# రక్త క్యాన్సరుకు సంబంధమున్న వైద్య అత్యవసరం ఎదుర్కొనేటప్పుడు

- మీరు రక్త క్యాన్సరుతో బాధపడుతున్నప్పుడు నొప్పి, వాపు, నీరసం లేదా నోటి నుంచి రక్తస్రావం అనుభవిస్తే ఎలాంటి జాప్యం లేకుండా వైద్య సహాయం కోరండి.

- ఎఎంఎల్ మరియు ఎఎల్ఎల్ క్యాన్సరు రోగులు ఆకస్మిక అత్యవసర పరిస్థితులు ఎదుర్కోవచ్చు, కాబట్టి వాళ్ళను మంచి ఆసుపత్రికి దగ్గరలో ఉంచవలసిందిగా సలహా ఇవ్వడమైనది. ఎప్పుడు అత్యవసరం కలిగినా, మెయింటెనెన్స్ కోసం ఆసుపత్రి నుంచి వెంటనే సహాయం కోరాలి. కేంద్ర చికిత్స పొందడంతో పాటు, సరైన రక్త కౌంట్ నిర్వహించేందుకు డాక్టరు లేదా ఆసుపత్రి సహాయం కూడా తీసుకోవాలి.

- సిఎల్ఎల్ మరియు సిఎంఎల్ రోగులు కేంద్రం యొక్క మోతాదు ఉపయోగించాలి మరియు తమ రక్త కౌంట్‌ని అదుపులో ఉంచుకునేందుకు అలోపతిక్ డాక్టరు సహాయం కూడా తీసుకోవాలి. డబ్ల్యుబిసి కౌంట్ అరవై వేలను మించినప్పుడు, డాక్టరు సలహా తీసుకోండి మరియు కౌంట్‌ని తగ్గించుకునేందుకు ఆంగ్ల మందు తీసుకోండి. కౌంట్ ఇరవై వేల కంటే దిగువకు పడిపోయినప్పుడు, ఈ మందు ఉపయోగించడం ఆపేయండి. భవిష్యత్తులో ఆంగ్ల మందుపై ఆధారపడటాన్ని నివారించేందుకు ఈ ప్రక్రియ సహాయపడగలదు.



# హోడ్జ్‌కిన్స్ లేదా నాన్–హోడ్జ్‌కిన్స్‌లో వైద్య అత్యవసరం

హోడ్జ్‌కిన్స్ లేదా నాన్–హోడ్జ్‌కిన్స్ వ్యాధి గల రోగులు సాధారణంగా శరీరంలో గడ్డలు లేదా గణువులు ఏర్పడే సమస్యలు అనుభవిస్తారు. ప్రాచీన ఆయుర్వేద ఆధారిత థెరపీకి అదనంగా, తమ అవసరాన్ని బట్టి క్యాన్సరు స్పెషలిస్టు లేదా ఆసుపత్రి సహాయం కూడా వాళ్ళు తీసుకోవాలి.

# మెదడు క్యాన్సరుకు వైద్య అత్యవసరం కలిగినప్పుడు

మెదడు క్యాన్సరు గల రోగులు తరచుగా వికారం, జ్ఞాపకశక్తి కోల్పోవుట మరియు దిగువ కాళ్ళల్లో పక్షవాతం అనుభవిస్తుంటారు. సాధారణంగా, ఈ సమస్యలను వెంటనే పరిష్కరించలేము, కానీ రోగులు ఇప్పటికీ మంచి ఫిజీషియన్ సంరక్షణలో ఉండాలి.





# ప్రొస్టేట్, సర్కోమా (ఎముక), మల్టిపుల్ మైలోమా మరియు ఇతర ఎముక సంబంధ క్యాన్సర్లు ఉన్న రోగులకు



ప్రొస్టేట్, సర్కోమా (ఎముక), మల్టిపుల్ మైలోమా లాంటి ఎముక సంబంధ క్యాన్సర్లు ఉన్న రోగులకు, శారీరక ఒత్తిడి మరియు శ్రమను నివారించడం ముఖ్యం. శరీరంలోని ప్రభావిత ప్రాంతాలకు ఎక్కువగా మసాజ్ చేయకూడదు. ఎక్కువ దూరం నడవడం, కదలడం, మరియు శారీరక వ్యాయామం చేయడం మానుకోవలసిందిగా సిఫారసు చేయబడుతోంది. ఒకవేళ నొప్పి తీవ్రంగా ఉంటేనే పెయిన్‌కిల్లర్స్ తీసుకోవాలి.





# ప్రొస్టేట్, మూత్రపిండాల మరియు మూత్ర బ్లాడర్ వ్యాధులు గల రోగులకు

- రోగులు మూత్రం నిలుపుకొనుట, రక్తస్రావం, మంటపుట్టడం మరియు నొప్పి లాంటి సమస్యలు అనుభవించవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో, అర్హులైన ఫిజీషియన్ లేదా ఆసుపత్రి సహాయం తీసుకోవలసిందిగా సూచించబడుతోంది.
- మూత్ర బ్లాడర్ సమస్యలు ఉన్న రోగులు న్యూట్రిషనల్ ఎనర్జీ చికిత్స సమయంలో రక్తస్రావం సమస్య కూడా ఎదుర్కోవచ్చు. ఇలాంటి పరిస్థితిలో, క్యాన్సరు ఆసుపత్రి సహాయం తీసుకోవలసిందిగా సలహా ఇవ్వబడుతోంది.



# మీ సూచనలు మాకు ముఖ్యం

క్యాన్సరు రోగులకు మరియు వాళ్ళ కుటుంబాలకు సహాయం అందించడం ఈ పుస్తకం లక్ష్యం. దీనివల్ల వీళ్ళు చికిత్స సమయంలో డి.ఎస్. రిసెర్చ్ సెంటర్‌తో ప్రభావవంతంగా కనెక్ట్ అవ్వగలుగుతారు. క్యాన్సరుతో బాధపడుతున్న వారికి సహాయపడేందుకు మేము కట్టుబడివున్నాము. వాళ్ళు వ్యాధి ప్రారంభ దశల్లో ఉన్నా, లేదా వ్యాధి ఇప్పటికే గణనీయంగా పురోగమించివున్నా.

మా రోగులకు సాధ్యమైనంత సహాయం మొత్తం ఇవ్వడానికి మేము కట్టుబడివున్నాము. మీ ప్రశ్నలకు సమాధానం పొందడానికి ఈ పుస్తకం మీకు సహాయపడుతుందని మేము ఆశిస్తున్నాము. భవిష్యత్తులో మా సేవలను మెరుగుపరచుకునేందుకు మీ అమూల్యమైన సలహా సూచనలు మాకు సహాయపడతాయి.

మీ ఆలోచనలు మరియు స్పందనలను మేము స్వాగతిస్తున్నాము. మీరు ఈమెయిల్ ద్వారా మీ ప్రశ్నలు పంపవచ్చు. దయచేసి మీ సలహా సూచనలు ఇవ్వండి, దీనివల్ల మేము మా సామర్థ్యాన్ని మెరుగుపరచుకోగలము. క్యాన్సరు రోగులకు సహాయపడటం మా లక్ష్యం, దీనివల్ల వాళ్ళు ఆరోగ్యకరమైన మరియు మామూలు జీవితానికి తిరిగిరాగలరు. క్యాన్సరుపై మరింత సమాచారం మరియు సహాయం కోసం, దయచేసి మమ్మల్ని +91 81305 94141లో సంప్రదించండి లేదా మాకు **info@dsresearchcentre.org**.కి రాయండి.

క్యాన్సరు సోకినప్పుడు, ఇది రోగి యొక్క శరీరాన్ని మాత్రమే ప్రభావితం చేయదు, ఇది సమాజం మొత్తంపై నల్లని మచ్చ ఏర్పరుస్తుంది, జీవనశైలి స్పృహను క్షీణింపజేస్తుంది. క్యాన్సరు పేరుతో ముడిపడివున్న ఆతృత మరియు భయాన్ని పారదోలేందుకు మనం తప్పకుండా శ్రమించాలి మరియు విజయవంతమైన చికిత్స మరియు నిరోధకతను పెంపొందించాలి. విజ్ఞానం శక్తి మరియు సాక్ష్యం ఆధారిత సమాచారం, క్యాన్సరు పేరుతో ముడిపడివున్న ఆతృత మరియు భయాన్ని పారదోలగలవు, విజయవంతంగా చికిత్స చేయడాన్ని మరియు నిరోధించడానికి మార్గం సుగమం చేస్తాయి. ఇలా జీవనశైలి నేరుగా పెరగడం భయంపై సైన్స్ సాధించిన విజయంగా చెప్పవచ్చు.''

ప్రొఫెసర్ శివ శంకర్ త్రివేది
వ్యవస్థాపకులు మరియు శాస్త్రవేత్త, డి.ఎస్. రీసెర్చ్ సెంటర్.
''క్యాన్సరు ఓడిపోవడం మొదలైంది'' పుస్తకం నుంచి.

D.S. Research Centre
LET US SAVE OUR WORLD FROM CANCER
An "ISO 9001:2015" Organization

+91 81305 94141
info@dsresearchcentre.org

Follow us on:

బెంగళూరు | గువహాటి | హైదరాబాద్ | కోల్‌కతా | ముంబయి | వారణాసి

**డిస్క్లైమర్:** ఈ పుస్తకంలో ఇవ్వబడిన సమాచారం అవగాహన కల్పించడానికి మాత్రమే మరియు ప్రొఫెషనల్ వైద్య సలహా, రోగనిర్ధారణ లేదా చికిత్సకు ప్రత్యామ్నాయంగా ఉద్దేశించినది కాదు. వైద్య స్థితి గురించి మీకు గల ప్రశ్నలు ఏవైనా మీ ఫిజీషియన్ లేదా ఇతర యోగ్యులైన హెల్త్‌కేర్ ప్రొవైడర్‌ని సంప్రదించి సలహా పొందగలరు. ఈ పుస్తకం మీరు చదివారని కారణంతో ప్రొఫెషనల్ వైద్య సలహా తీసుకోవడం ఎప్పుడూ విస్మరించకండి లేదా జాప్యంచేయకండి.